19-02-2025
బుధవారం
మల్కాజిగిరి
jayabherinews
JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 155 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



## ప్రధాన ఎన్నికల కమిషనర్ పదవీ విరమణ

**జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:**

2024 లోక్‌సభ ఎన్నికలను, కీలకమైన జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలను పర్యవేక్షించిన ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) రాజీవ్ కుమార్ మంగళవారం పదవీ విరమణ చేశారు. 25వ సిఇసిగా సుమారు మూడు సంవత్సరాలు సాగిన రాజీవ్ కుమార్ హయాం ఎక్కువ ఎన్నికల విజయాలను నమోదు చేసింది. అయితే, ఆయన పక్షపాతంతో వ్యవహరించారని ప్రతిపక్షాలు పదే పదే ఆరోపణలు చేశాయి. ఎన్నికల కమిషనర్‌గా 2020 సెప్టెంబర్ 1న ఇసిలో చేరిన రాజీవ్ కుమార్ 2022 మే 15న 25వ సిఇసిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన రెండు హోదాల్లో దాదాపు నాలుగున్నర సంవత్సరాల పాటు ఇసిలో సేవలు అందించారు. ఇసిగా తన హయాంలో ఆయన వ్యవస్థాత్మక, సాంకేతిక, సామర్థ్యం అభివృద్ధి, కమ్యూనికేషన్. అంతర్జాతీయ సహకారం, పరిపాలన యంత్రాంగం వంటి వివిధ అంశాల్లో సంస్కరణలు తీసుకువచ్చారు.

...మిగతాది 2 లో



## 22 వేల కోట్లు కొట్టేశారు

...మిగతాది 2 లో

**'ప్రస్తుత కాలంలో ఫేక్ న్యూస్ ప్రధానమైన ముప్పు. ఇది పౌరులకు, ఆర్థిక వ్యవస్థకు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో గందరగోళం ఏర్పడుతుంది. సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ కోసం ఎకో సిస్టమ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు నిపుణులు, ఐటీ సంస్థలతో కలిసి పనిచేసేందుకు, అన్ని రకాల వనరులు ప్రభుత్వం సమకూరుస్తోంది. దాంతో తెలంగాణను సెక్యూర్ బిజినెస్ హబ్ గా మార్చాల్సిన అవసరం ఉంది. 1930 నంబర్ ను అందరికీ షేర్ చేయండి. ఇది సైబర్ నేరాలకు సంబంధించిన 24/7 హెల్ప్‌లైన్. సైబర్ సెక్యూరిటీ బ్యూరో, పౌరులను రక్షించడానికి సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో మన రాష్ట్రం ఒకటి. నేరాల విధానం వేగంగా మారుతోంది కనుక షీల్డ్ 2025 అత్యంత కీలక సదస్సు. సమాజంలో వస్తున్న సవాళ్లను ఎదుర్కోవడానికి అన్ని రకాల ప్లాన్స్ సిద్ధం చేయాలి.**

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 18:**

దేశంలో సైబర్ నేరగాళ్లు గత ఏడాది ఏకంగా రూ. 22,812 కోట్ల మేర దోచుకున్నారని ఒక అంచనా అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. దేశంలోనే సైబర్ సేఫ్టీలో తెలంగాణను నంబర్ వన్ గా నిలపడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు. షీల్డ్ 2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ను అభినందించారు. డిజిటల్ సేఫ్టీ, ఫ్యూచర్ గురించి చర్చించేందుకు షీల్డ్ 2025 (వేదికగా మారింది. తెలంగాణను నంబర్ 1 సైబర్‌సేఫ్ స్టేట్‌గా మార్చేందుకు పనిచేస్తున్న మిమ్మల్ని కలుసుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు. 1930 నంబర్ గుర్తుంచుకోండిరేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'ప్రస్తుత కాలంలో ఫేక్ న్యూస్ ప్రధానమైన ముప్పు. ఇది పౌరులకు, ఆర్థిక వ్యవస్థకు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో గందరగోళం ఏర్పడుతుంది. సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ కోసం ఎకో సిస్టమ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు నిపుణులు, ఐటీ సంస్థలతో కలిసి పనిచేసేందుకు, అన్ని రకాల వనరులు ప్రభుత్వం సమకూరుస్తోంది. దాంతో తెలంగాణను సెక్యూర్ బిజినెస్ హబ్ గా మార్చాల్సిన అవసరం ఉంది. 1930 నంబర్ ను అందరికీ షేర్ చేయండి. ఇది సైబర్ నేరాలకు సంబంధించిన 24/7 హెల్ప్‌లైన్. సైబర్ సెక్యూరిటీ బ్యూరో, పౌరులను రక్షించడానికి సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో మన రాష్ట్రం ఒకటి. నేరాల విధానం వేగంగా మారుతోంది కనుక షీల్డ్ 2025 అత్యంత కీలక సదస్సు. సమాజంలో వస్తున్న సవాళ్లను

...మిగతాది 2 లో

## పౌల్ట్రీ రైతులకు కోట్లల్లో నష్టం



బర్డ్ ఫ్లూ విజృంభిస్తున్నది. ఇప్పటికే ఏపీలో లక్షలాది కోళ్లు చనిపోయాయి. పౌల్ట్రీ రైతులకు కోట్లల్లో నష్టం వాటిల్లింది.. బర్డ్ ఫ్లూ విస్తరిస్తున్న నేపథ్యంలో చికెన్ తినొద్దని ప్రభుత్వాలు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాయి. రెండు తెలుగు రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. ఆంధ్ర సరిహద్దుల్లో నుంచి కోళ్లను తెలంగాణలో కిరానివ్వకుండా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. బర్డ్ ఫ్లూ వ్యాపిస్తున్న నేపథ్యంలో చికెన్ అమ్మకాలు దారుణంగా పడిపోయాయి. మొన్నటిదాకా కిలో చికెన్ ధర 230 నుంచి 250 వరకు పలకగా.. ఇప్పుడు అది 150 కి పడిపోయింది. దీంతో పౌల్ట్రీ సంస్థలు దారుణంగా నష్టపోతున్నాయి.

...మిగతాది 2 లో



## నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకం

- రాష్ట్రపతి ఆమోదం

**జయభేరి, న్యూఢిల్లీ :**

భారత నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్ నియమితులయ్యారు ఎన్నికల కమిషనర్ ఈసీ, గా వివేక్ జోషిని ఎంపిక చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని త్రిసభ్య సెలక్షన్ కమిటీ ఖరారు చేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ సీఈసీ, ఎన్నికల కమిషనర్ ఈసీ, పదవిని చేపట్టబోయే వ్యక్తుల పేర్లను ఈ నోటిఫికేషన్లలో వెల్లడించారు. కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్‌రాం మేఘ్వాల్ నేతృత్వంలోని సెర్చ్ కమిటీ ప్రతిపాదించిన ఐదుగురు అభ్యర్థుల జాబితాలో జ్ఞానేశ్ కుమార్‌ను ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా ఎంపిక చేశారు.

...మిగతాది 2 లో

## హామీల అమలు కోసం క్యాలెండర్



**జయభేరి, విజయవాడ, ఫిబ్రవరి 18:**

ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ కూటమి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు సిద్ధమవుతుంది. వరసగా హామీలను అమలు చేయాలని నిర్ణయించింది. వచ్చే నెల నుంచి ఇక సూపర్ సిక్స్ హామీల అమలు నెలకొకటి అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ఎన్నికల వేళ హామీ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రజల్లో కొంత అసంతృప్తి పెరిగింది. కేవలం రాజధాని నిర్మాణాలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని, తమ గోడును పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. స్థానిక నేతల వద్ద కూడా ప్రజలు ఇదేరకమైన అభిప్రాయాన్ని వెళ్ల గక్కతుండటంతో ఇక వరసగా హామీలు అమలు చేయాలని నిర్ణయించారు. ముందుగా మార్చి నెల నుంచి అంటే ఉగాది నాటి నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేయనున్నారు.

...మిగతాది 2 లో




## స్ఫూర్తితోనే విధి విధానాలు

- తెలంగాణ ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా భూభారతి చట్టం చేశాం
- విధివిధానాలపై కలెక్టర్లతో వర్క్ షాప్
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**జయభేరి, హైదరాబాద్ :**

ప్రజాస్వామ్యయుతంగా అసెంబ్లీలో డ్రాఫ్ట్ బిల్లు పెట్టి ఆ తర్వాత మేధావులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సలహాలు సూచనలు తీసుకొని దేశానికి ఆదర్శంగా ఉండేలా భూ భారతి ఆర్వోఆర్ 2025 చట్టాన్ని తీసుకువచ్చామని అదే స్ఫూర్తితో ఈ చట్టానికి సంబంధించిన విధివిధానాలను రూపొందిస్తున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. తెలంగాణ ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో, విస్తృత స్థాయిలో అభిప్రాయాలను సేకరించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. భూభారతి చట్టం రూపకల్పనకు ఎంత కష్టపడ్డామో ఈ చట్టానికి సంబంధించిన విధివిధానాలను తయారు చేయడానికి అదే స్థాయిలో కసరత్తు చేయాలని అధికారులను కోరారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేలా చిన్న చిన్న తప్పులకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా విధివిధానాలను

...మిగతాది 2 లో



## ఆసియాను శాసిస్తున్న ఇండియన్ బిలీయనీర్స్

**జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:**

ఆసియాలోని సంపద చార్టులలో భారతీయులు ఆధిపత్యం చెలాయిస్తున్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ కొన్నేళ్లుగా అగ్రస్థానంలో ఉంటున్నారు. తాజాగా ఈ జాబితాలో పలు భారతీ కుటుంబాలు కూడా చేరాయి. ప్రపంచంలో అత్యంత ధనవంతుడు టెస్లా, స్పేస్ ఎక్, ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్. ప్రస్తుతం డోస్ చైర్‌పర్సన్‌గా కూడా ఉన్నారు. ఆయనతో అనేక మంది పోటీ పడుతున్నారు. కానీ, రెండేమూడేళ్లుగా మస్కే అగ్రస్థానంలో ఉంటున్నారు. ఇక ఆసియా ధనవంతుల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్

...మిగతాది 2 లో

...మిగతాది 2 లో

## ఆర్టిఫిషియల్ సన్ సాధ్యమేనా

▶▶ మొదటిపేజీ తరువాయి

## 22 వేల కోట్లు కొట్టేశారు

ఎదుర్కోవడానికి అన్నిరకాల ప్లాన్స్ సిద్ధం చేయాలి. సైబర్ క్రైంను నియంత్రించడంలో దేశంలోనే మన రాష్ట్రం ముందు వరుసలో ఉంది. కానీ సైబర్ నేరాలను అరికట్టేందుకు సంబంధిత విభాగాలను బలోపేతం చేయాలి. నేరం జరిగిన తరువాత పట్టుకోవడం కాదు.. నేరం జరగకుండా, సైబర్ నేరాలు జరగకుండా నిరోధించగలగాలి. ఫేక్ న్యూస్ తో పాటు ఆర్థిక నేరాలను నిరోదించాలి. సైబర్ క్రైమ్ నియంత్రణలో తెలంగాణను దేశానికే రోల్ మోడల్ గా మార్చుతాం.గత ఏడాది 7 కొత్త ప్రత్యేక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లను ప్రారంభించాం. వీటి ఏర్పాటుతో సేవలు అందిస్తున్న డీజీపీ, సైబర్ బ్యూరో డైరెక్టర్ ని అభినందిస్తున్నా. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు TGCSB బృందానికి అభినందనలు. మన రాష్ట్రాన్ని సైబర్ సేఫ్ స్టేట్ గా మార్చేందుకు అంతా కలిసి పనిచేద్దామని' తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈజీ మనీ కోసం చూడకుండా సొంతంగా కష్టపడి డబ్బులు సంపాదించుకుంటే లోన్ యాప్స్ సమస్యలు తీరతాయని సూచించారు. నగదు ప్రైజ్, కోట్ల లాటరీ అని మెసేజ్ లు వస్తే అలాంటి లింక్స్ జోలికి వెళ్లకపోవడమే మంచిదని ప్రజలకు సూచించారు. డీప్ ఫేక్ న్యూస్ తో ప్రమాదం పొంచి ఉందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. తప్పుడు వార్తల విషయంలో సోషల్ మీడియాను కంట్రోల్ చేయాలని, అలాంటి సమాచారం సమాజానికి శ్రేయస్కరం కాదన్నారు. కొంతమంది సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ను ప్రచారం చేస్తున్నారని గుర్తుచేశారు. అలాగే ఆర్థిక నేరాలను నిరోధించాల్సిన అవసరం ఉందన్నారు. సైబర్ క్రైమ్ నియంత్రణలో తెలంగాణను దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుదామన్నారు. సమాజంలో వస్తున్న మార్పులు, సవాళ్లను ఎదుర్కోవడానికి అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచన చేశారు సీఎం. సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 నిరంతరం అందుబాటులో ఉంటుందన్నారు. సైబర్ క్రైం పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో 14 రాష్ట్రాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. సైబర్ నేరాల నిరోధానికి దేశం మొత్తం యూనిట్ గా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా అధికారులను అభినందించారు సీఎం రేవంత్ రెడ్డి.

## భూ భారతి స్ఫూర్తితోనే విధి విధానాలు

రూపొందించాలని అధికారులకు సూచించారు. భూభారతి చట్టానికి సంబంధించి విధివిధానాలను రూపొందించడంపై హైదరాబాద్ లోని ఎం.సీ.ఆర్.హెచ్.ఆర్.డి.లో కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులతో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న వర్క్ షాప్ లో మొదటి రోజు మంగళవారం నాడు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "ఎలాంటి విధి విధానాలు తయారు చేయకుండానే 2020 ఆర్వోఆర్ చట్టాన్ని ఆనాటి ప్రభుత్వం అమలులోకి తీసుకురావడంతో ఎదురైన ప్రతికూల పరిస్థితులు మన కళ్లముందే కనిపిస్తున్నాయి. ఆనాటి పాలకులు గొప్పగా చెప్పుకున్న ధరణిలో అన్ని లొసుగులు, లోపాలే. నిబంధనల రూపకల్పన లేకుండానే అమలులోకి తీసుకువచ్చిన 2020 ఆర్ఓఆర్ చట్టం వల్లే లక్షలాది మంది రైతులు రోడ్డున పడ్డారు. చట్టం తీసుకువచ్చి మూడు సంవత్సరాలు గడచినా కూడా ఆనాటి ప్రభుత్వం విధివిధానాలను రూపొందించలేదు.

## హామీల అమలు కోసం క్యాలెండర్

దీనికి సంబంధించి విధివిధానాలను రూపొందించాలని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. అదే సమయంలో ఇతర రాష్ట్రాల్లో అనుసరించే పద్ధతులను అధ్యయనం చేసి వచ్చిన మంత్రుల కమిటీ కూడా ప్రభుత్వానికి నివేదిక అందించింది. అయితే జిల్లాల వరకే ఉచిత బస్సు ప్రయాణాన్ని పరిమితం చేస్తే పెద్దగా భారం పడదని నివేదికలో పేర్కొనడంతో ఆ దిశగా అమలు చేయాలని నిర్ణయించారు. ఉగాది రోజు చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలు విద్యను అభ్యసిస్తున్నా వారికి ఏడాదికి పదిహేను వేల రూపాయలు చెల్లించాలని నిర్ణయించారు. ఏప్రిల్ నెల నుంచి ఈ పథకం మొదలయ్యే అవకాశాలున్నాయి. అయితే లబ్ధిదారుల ఎంపిక ఏ విధంగా ఉండాలన్నదానిపై కూడా ఇప్పటికే క్లారిటీకి వచ్చారు. ఆధార్ కార్డుతో పాటు తెలుపు రంగు రేషన్ కార్డు ఉన్నవారికి ఈ పథకం అమలు చేయనున్నారని తెలిసింది. ఇప్పటికే దీనికి సంబంధించిన లబ్ధిదారుల జాబితాను తయారు చేసే పనిలో అధికారులు ఉన్నారు. ఎంత మంది ఉన్నా అందరికీ ఇస్తామని చెప్పడంతో అది మరింత భారం కాకుండా కొన్ని నిబంధనలు రూపొందించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.. ఈ పథకం కింద ఏడాదికి ఇరవై వేల రూపాయలు ఇస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ప్రకటించారు. కూటమి పార్టీల మ్యానిఫేస్టోలో కూడా పెట్టారు. అయితే కేంద్ర ప్రభుత్వం తరహాలోనే మూడు విడతలుగా నగదును రైతుల ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. తొలి విడత నిధులను మే నెలలో ఇచ్చేందుకు అవసరమయిన నిధులను సిద్ధంచేయాలని అధికారులను చంద్రబాబు ఆదేశించినట్లు సమాచారం. దీంతో వరసగా మార్చి, ఏప్రిల్ మే నెలల్లో తాము ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమవుతుంది. బడ్జెట్ లో కూడా వీటికి నిధులు కేటాయించే అవకాశాలున్నాయి.

## ఎన్నికల కమిషనర్ పదవీ విరమణ

రాజీవ్ కుమార్ 31 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికలు, 2022లో రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికలు, 2024లో లోక్‌సభ ఎన్నికలు, రాజ్యసభ ఎన్నికల నిర్వహణను పర్యవేక్షించడం ద్వారా ఒక 'సంపూర్ణ ఎన్నికల వలయాన్ని' పూర్తి చేశారు. అయితే, ఇవిఎంల సామర్థం వోటర్ల డేటా తారుమారు, అధికార బిజెపి పట్ల 'ఔదాశీన్యం' ప్రదర్శించడం సహా పలు అంశాలపై ప్రతిపక్షాలు, హక్కుల కార్యకర్తల నుంచి ఆయన తరచు విమర్శలు ఎదుర్కొన్నారు. కమిషన్ ఆరోపణలకు లిఖితపూర్వకంగా స్పందించి, తిరస్కరించగా, రాజీవ్ కుమార్ తనను, ఇసిని సమర్థించుకోవడానికి తరచు కవితలను ఎంచుకున్నారు. 'రిటైర్‌మెంట్ అనంతరం పదవి చేపట్టడానికి అధికార బిజెపి పట్ల ఉదాశీనంగా వ్యవహరిస్తున్నారని' విమర్శలు వచ్చినప్పుడు రాజీవ్ కుమార్ తాను పదవీ విరమణ చేసిన తరువాత 'ఆత్మావలోకనానికి ఆరు నెలల పాటు 'హిమాలయాలకు' వెళతానని ప్రకటించారు.

## నూతన ఎన్నికల కమిషనర్ నియామకం

దీంతో సెలక్షన్ కమిటీ ఖరారు చేసిన నూతన సీఈసీని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సిఫార్సు చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. అనంతరం సోమవారం రాత్రి భారత 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. 19న జ్ఞానేశ్ కుమార్ సీఈసీగా బాధ్యతలు స్వీకరించనున్నారు. సీఈసీగా జ్ఞానేశ్ కుమార్ ఈ పదవిలో 2029 జనవరి 26దాకా కొనసాగుతారు. జ్ఞానేశ కుమార్ కేరళ క్యాడర్‌కు చెందిన 1988 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. ఈయన 2024 మార్చిలో ఎన్నికల కమిషనర్ ఈసీ,గా నియమితులయ్యారు. కొత్త సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పర్యవేక్షణలోనే బిహార్, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. జ్ఞానేశ్ కుమార్ కేంద్ర హోంశాఖలో పని చేస్తున్న సమయంలో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన బిల్లు రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు.

## ఆసియాను శాసిస్తున్న బిలీయనీర్స్

అధినేత ముఖేష్ అంబానీ టాప్ వన్‌లో ఉన్నారు. ఆయనతో అనేక మంది పోటీ పడుతున్నా.. అగ్రస్థానంలో అంబానీ కుటుంబమే ఉంది. తాజాగా బ్లూమ్‌బెర్గ్ ఆసియాలో అత్యంత సంపన్నులైన 20 జాబితా విడుదల చేసింది. ఇందులో ఆరుగురు భారతీయులు ఉన్నారుఅంబానీ కుటుంబం 90.5 బిలియన్ డాలర్ల సంపదతో బ్లూమ్‌బెర్గ్ చార్టులలో అగ్రస్థానంలో ఉంది. ఈ కుటుంబానికి చెందిన ప్రధాన సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్. దివంగత పారిశ్రామికవేత్త ధీరూభాయ్ అంబానీ కుమారుడు ముఖేష్ అంబానీ నేతృత్వంలో ఈ సంస్థ ఉంది. అతని నివాసం, 27 అంతస్తుల భవనం, ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఖరీదైన ప్రైవేట్ నివాసంగా పిలువబడుతుంది. జాబితాలో రెండోస్థానంలో థాయిలాండ్‌లోని చీరవనాంట్ కుటుంబం, మొత్తం సంపద 42.6 బిలియన్ డాలర్లు. ఇది అంబానీల సంపదలో సగం కంటే తక్కువ. ఈ కుటుంబం ఆహారం, రిటైల్ మరియు టెలికాం యూనిట్లను నిర్వహించే చారోయెన్ పోక్‌ఫాండ్ గ్రూప్‌ను కలిగి ఉంది. బ్యాంక్ సెంట్రల్ ఆసియాతో వారి విజయం, పొగాకు వ్యాపారంతో వారి ప్రారంభం కారణంగా ఇండోనేషియాకు చెందిన హార్టోనో కుటుంబం 42.2 బిలియన్ల డాలర్ల సంపదతో తదుపరి స్థానంలో ఉంది. జాబితాలో నాల్గవ స్థానంలో భారతదేశానికి చెందిన మిస్త్రీ కుటుంబం ఉంది, ఈ కుటుంబం సంపద 37.5 బిలియన్ల డాలర్లు. ఈ కుటుంబానికి చెందిన షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ ఇంజనీరింగ్ నిర్మాణంతో సహా బహుళ రంగాలలో పనిచేస్తుంది. భారతదేశంలోని అతిపెద్ద సమ్మేళన సంస్థలలో ఒకటైన టాటా గ్రూప్‌లో ఈ కుటుంబం గణనీయమైన వాటాను కలిగి ఉంది. ఐదవ స్థానంలో హాంకాంగ్‌లోని అతిపెద్ద రియల్ ఎస్టేట్ డెవలపర్‌లలో ఒకటైన సన్ హంగ్ కై ప్రాపర్టీస్‌ను కలిగి ఉన్న హాంకాంగ్‌కు చెందిన క్వాక్ కుటుంబం ఉంది.

# ఆర్టిఫిషియల్ సన్ సాధ్యమేనా

టెక్నాలజీ పరంగా భారత్ అగ్రదేశాలకు పోటీగా నిలబడింది. అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ ఇప్పుడు ప్రపంచదేశాల దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ క్రమంలోనే, అంతర్జాతీయ సహకార కార్యక్రమాల్లో భారత్ భాగస్వామ్యం కోసం అగ్రదేశాలన్నీ ఎదురుచూస్తున్నాయి. అందుకే, అమెరికాలో కొత్త ప్రెసిడెంట్ వచ్చీ రాగానే భారత్ ప్రధాని నరేంద్ర మోడీకి ఆహ్వానం పలికారు.



అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇన్విటేషన్‌తో.. అమెరికా వయా ఫ్రాన్స్ ప్రయాణాన్ని షెడ్యూల్ చేసుకున్న భారత్ ప్రధాని... ఫ్రాన్స్‌లో ఒక చారిత్రక కార్యక్రమాన్ని కూడా సందర్శించారు. అదే ఇప్పుడు దేశవ్యాప్తంగా కీలకమైన అంశాన్ని చర్చకు పెట్టింది.ఈ జర్నీలో మోడీ ఫ్రాన్స్‌లో ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో కలిసి.. దక్షిణ ఫ్రాన్స్‌లోని అంతర్జాతీయ థర్మో న్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్ITER ప్రాజెక్టును సందర్శించారు. "ది వే" అని పిలుస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా.. భూమిపైన 'మినీ సూర్యుణ్ని' సృష్టిస్తున్నారు. అవును, నిజం. అంతరిక్షంలో భగ భగ మండే సూర్యుడి శక్తి లాంటి అత్యున్నత శక్తిని ఇక్కడ సృష్టిస్తున్నారు. న్యూక్లియర్ ఫ్యూజన్ ప్రక్రియ ద్వారా పారిశ్రామిక స్థాయిలో న్యూక్లియర్ ఎనర్జీని ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంది. అందుకే, ఈ ప్రాజెక్ట్ తో.. భూమిపై మొట్టమొదటి "మినీ సన్" అభివృద్ధి జరుగుతోందనేది ఆసక్తిని రేపుతోంది. ఈ ప్రదేశాన్ని ప్రధాని మోడీ సందర్శించిన తర్వాత ఈ 'కృత్రిమ మినీ సూర్యుడి'పై మరింత చర్చ జరుగుతోంది.నిజానికి, సూర్యుడు, నక్షత్రాలకు శక్తినిచ్చే న్యూక్లియర్ ఫ్యూజన్ ఎనర్జీని ఉపయోగించడమే ఐటీఈఆర్ ప్రాజెక్ట్ లక్ష్యం. ఈ ప్రక్రియ ద్వారా స్థిరమైన, కార్బన్‌ఉద్గారరహిత క్లీన్ ఎనర్జీని సృష్టించాలని ఎంతో కాలంగా ప్రపంచ దేశాలు ఆలోచిస్తున్నాయి. కాగా, ఫ్రాన్స్ నేలపై తలపెట్టిన ఈ ప్రపంచ ప్రాజెక్ట్‌లో భారత్ కీలక భాగస్వామిగా ఉంది. ఈ భారీ ప్రాజెక్ట్ మొత్తం ఖర్చులో 10% వాటా.. అంటే, రూ.17 వేల 500 కోట్లు భారతదేశం ఖర్చు చేస్తోంది. ఇది మాత్రమే కాదు.. ఈ ప్రత్యేకమైన రియాక్టర్‌లోని అతిపెద్ద భాగమైన రిఫ్రిజిరేటర్‌ను కూడా భారతదేశమే అందిస్తోంది. అంటే, ఈ ప్రాజెక్ట్‌లోని కీలక, ప్రధాన మిషన్‌పై 'మేడ్ ఇన్ ఇండియా' స్టాంప్ కనిపిస్తుంది.

ఈ ఐటీఈఆర్ ప్రస్తుతం ఫ్రాన్స్‌లోని కాడరాచే ప్రాంతంలో నిర్మాణ స్థాయిలో ఉంది. రాబోయే కొన్ని సంవత్సరాల్లో ఈ ప్రాజెక్ట్ ద్వారా మొదటి ప్లాస్మాను సృష్టించాలని భావిస్తున్నారు. ఇక, ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యి, పనిచేయడం ప్రారంభించగానే..ఐటీఈఆర్ దాని ఫ్యూజన్ ప్రతిచర్యను మొదలుపెట్టడానికి, ఎక్కువ ఎనర్జీని ఉత్పత్తి చేసే మొదటి భారీస్థాయి ఫ్యూజన్ రియాక్టర్ కావాల్సి ఉంది. ఇక, ప్రపంచంలోనే అతిపెద్ద టోకామాక్ అనే అయస్కాంత ఫ్యూజన్ పరికరాన్ని

**ఈ సర్వేలో తాము ఏఐ సాంకేతికతను తరచుగా వినియోగిస్తున్నట్లుగా తెలిపిన అంతర్జాతయ సగటు 31 శాతం, కాగా.. భారత్‌లో ఇది 65 శాతంగా తేలింది. ఈ సర్వేను 2024 జూలై 19 నుంచి ఆగస్టు 09 మధ్యలో నిర్వహించినట్లు సర్వే సంస్థ తెలపగా.. అంతకు క్రితం ఏడాది అయిన 2023తో పోల్చితే ఈ పెరుగుదల 26 శాతం అధికం అని వెల్లడించింది. అయితే.. దేశంలోని మిలీనియల్స్ అంటే 2544 ఏళ్ల మధ్యనున్న వారు ఈ ట్రెండ్ లో ముందంటలో ఉన్నారని తేలింది. అలాగే.. మొత్తం ఇంటర్నెన్ వినియోగిస్తున్న మిలీనియల్స్ లో 84 శాతం మంది ఏఐ టెక్నాలజీని ఏదో ఓ సందర్భంలో వినియోగిస్తున్నట్లు వెల్లడించారు.**

అసెంబుల్ చేయడంతో సహా, మండుతున్న ప్లాస్మాను సృష్టించి, దాన్ని నియంత్రించి, చివరికి 500 మెగా వాట్ల న్యూక్లియర్ ఫ్యూజన్ శక్తిని ఉత్పత్తి చేసే అయస్కాంత ఫ్యూజన్ పరికరం పని ఇప్పటికే పూర్తయ్యింది. దాదాపు 200 మంది భారతీయ శాస్త్రవేత్తలు, సహచరులు ప్రముఖ పరిశ్రమలఐటీఈఆర్ ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్నాయి. 1985లోనే ఈ అంతర్జాతీయ ఉమ్మడి ప్రయోగం అనే ఆలోచన మొదలయ్యిందిప్రపంచవ్యాప్తంగా అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ఐటీఈఆర్ ప్రాజెక్ట్ 2034లో శాస్త్రీయ కార్యకలాపాలను ప్రారంభించే అవకాశం కనిపిస్తుంది. అలాగే, 2036లో డ్యూటెరియం ప్లాస్మాలపై, పూర్తి అయస్కాంత శక్తితో పని మొదలౌతుందని అనుకుంటున్నారు. నిజానికి, ఈ ప్రాజెక్ట్ అసలు ప్లాన్‌తో పోలిస్తే ఇది మూడు సంవత్సరాల ఆలస్యం అయ్యింది. అయినప్పటికీ, దీని సంబంధిత ఫ్యూజన్ ఇంధనం డ్యూటెరియంట్రిటియంతో ఆపరేషన్ 2039లో ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే, భారత్, ఫ్రాన్స్‌లు అధునాతన అణు రియాక్టర్లపై ఒప్పందం కుదుర్చుకున్నాయి. అత్యాధునిక అణు సాంకేతికతపై ఇండోఫ్రెంచ్ సహకారానికి పెద్ద ప్రోత్సాహకంగా, ప్రధాని మోడీ తాజా పర్యటనలో సంతకం చేసిన మూడు అణు ఒప్పందాలలో ఇది ఒకటి. ఇందులో భాగంగా.. రెండు దేశాలు సంయుక్తంగా కొత్త తరం అధునాతన అణు రియాక్టర్లను అభివృద్ధి చేయడానికి అంగీకరించాయి.ప్రపంచానికి అపరిమితమైన క్లీన్ ఎనర్జీ సరఫరాను అందించడానికి ఈ ప్రాజెక్ట్ ప్రయత్నిస్తుంది. దీని మొత్తం ఖర్చు దాదాపు 22 బిలియన్ యూరోలకు పైగా ఉంటుంది. అయితే, ఈ ప్రాజెక్ట్ పూర్తి అయిన తర్వాత భారత్ ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని 100% పొందనుంది. నిజానికి, ఈ ప్రాజెక్ట్.. భారత్ పాల్గొంటున్న అత్యంత ఖరీదైన మెగాసైన్స్ ప్రాజెక్ట్. అలాగే, ప్రపంచవ్యాప్తంగా, ఐటీఈఆర్ అనేది భూమిపైన 21వ శతాబ్దంలో చేపట్టబోయే అత్యంత ఖరీదైన సైన్స్ ప్రాజెక్ట్‌గా కూడా గుర్తింపు పొందింది. ఇంత భారీ ప్రాజెక్ట్‌లో అత్యంత కీలకమైన రియాక్టర్‌ను కలిగి ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద రిఫ్రిజిరేటర్‌ను భారత్ తయారుచేయడం గర్వించాల్సిన అంశం.ఈ రిఫ్రిజిరేటర్‌ను గుజరాత్‌లోని లార్సెన్ & టూబ్రో రూపొందించింది. దీని బరువు ఏకంగా 3 వేల 800 టన్నులకు పైగా ఉంటుంది. అంటే, కుతుబ్ మినార్ ఎత్తులో దాదాపు సగం అనమాట. కాగా, ఈ భారీ ప్రాజెక్ట్ కోసం, భారతదేశం "ఇన్‌కన్డ్" మెటీరియల్‌ను కూడా అందించింది. ఇక, ఈ మొత్తం ప్రాజెక్ట్ నిర్మాణ వ్యయంలో 45% యూరోపియన్ యూనియన్ భరిస్తుండగా.. మిగిలిన సభ్య దేశాలు 9.1% ఖర్చును పంచుకుంటున్నాయి. అలాగే, 45 కి పైగా దేశాల నుండి పది లక్షలకు పైగా విభిన్న భాగాలను సేకరిస్తున్నారు.ఒకటి కేంద్రక విచ్ఛిత్తి.. మరొకటి, కేంద్రక సంలీనం. కేంద్రక విచ్ఛిత్తి అంటే ఒక అణువును రెండుగా విడగొట్టడం. న్యూక్లియర్ ఫ్యూజన్ అంటే రెండు అణువులను కలిపి ఒక అణువును తయారు చేయడం. ఈ రెండు పద్ధతుల్లోనూ అమితమైన శక్తి విడుదలౌతుంది. ఈ ప్రక్రియ ప్రకృతి సిద్ధంగా కూడా జరుగుతుంది. ఉదాహరణకు, సూర్యుడి నుంచి వేడి పుట్టడానికి న్యూక్లియర్ ఫ్యూజనే కారణం. అణు విద్యుత్ కేంద్రాల్లో అణు విచ్ఛిత్తిని ఉపయోగించి విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. కాగా, ఈ రెండూ ప్రక్రియలను అణ్వాయుధాల తయారీలో కూడా వాడతారు. అందుకే, చైనా తయారు చేస్తున్న సరిగ్గా ఇలాంటి కృత్రిమ సూర్యుడి గురించి ఆందోళనలు కూడా వస్తున్నాయి.చైనాలోని నైరుతి ప్రాంతంలో ఉన్న మియాన్యాంగ్ సిటీలో భారీ ఎత్తున లేజర్‌ఇగ్నిటెడ్ న్యూక్లియర్ ఫ్యూజన్ పరిశోధన కేంద్రాన్ని చైనా నిర్మిస్తోంది. దీనిని, అధునాతన పద్ధతిలో విద్యుత్ ఉత్పత్తి కోసం మాత్రమే కాకుండా.. అణ్వాయుధాల పరిశోధనా, తయారీని మెరుగు పరచడానికి కూడా వాడే అవకాశం ఉందనీ నిపుణులు భావిస్తున్నారు. అయితే, చైనా రహస్యంగా ఈ ప్రాజెక్ట్ అభివృద్ధి చేయడం.. ఆధునిక అణు పరిశోధనల్లో చైనా ఎంత విస్తృతంగా పనిచేస్తుందో తెలియజేస్తుంది. సాంప్రదాయ అణు పరీక్షలు అవసరం లేకుండా.. అణ్వాయుధ కేంద్రాన్ని బలోపేతం చేసే ప్రయోగాలకు చైనా సిద్ధమవుతోందని ఈ పరిణామం స్పష్టం చేస్తోంది.అయితే, ఈ ఫెసిలిటీని.. అణ్వాయుధాల అభివృద్ధి కోసం వాడుతుందా.. లేదంటే, అణు విద్యుత్తు కోసమే వినియోగిస్తుందా అనేది అంతుబట్టడం లేదు. ఈ అనుమానం ఎందుకొచ్చిందంటే.. మియాన్యాంగ్‌లో ఉన్న ఈ ఫెసిలిటీ.. అణ్వాయుధాల రూపకల్పనకు కూడా వాడుకోడానికి అనువుగా ఉంది. ఇక్కడున్న లేజర్‌ఇగ్నిటెడ్ ఫ్యూజన్‌లో ఉపయోగించే టెక్నాలజీ.. న్యూక్లియర్ టెస్ట్ నిర్వహించకుండానే అణ్వాయుధాలను అభివృద్ధి చేయడానికి, శుద్ధి చేయడానికి పనికొస్తుంది. అందుకే, తాజాగా దీనికి సంబంధించిన ఫెసిలిటీ గురించి శాటిలైట్ చిత్రాలు బయటపడిన తర్వాత ప్రపంచం విస్తుపోయింది.ఈ ప్రక్రియ ద్వారా అణు విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తారు. న్యూక్లియర్ ఫ్యూజన్ అంటే.. రెండు చిన్న పరమాణువుల కేంద్రకాలు సంలీనం చెంది, ఒకే ఒక పెద్ద కేంద్రకంగా ఏర్పడుతుంది. ఈ ప్రక్రియలో విచ్ఛిన్నమైన ద్రవ్యరాశి ఎనర్జీగా పుడుతుంది. సరిగ్గా, ఇలాంటి కేంద్రక సంలీన చర్య సూర్యుడిలో కూడా నిరంతరం జరుగుతుండటం వలన ఎనర్జీ అనంతంగా పుడుతూనే ఉంటుంది. ఈ చర్యలో రెండు హైడ్రోజన్ పరమాణువులు కలిసి ఒక హీలియం అణువుగా ఏర్పడుతూ అనంత శక్తి వస్తూనే ఉంటుంది. కాబట్టి, చైనా తయారుచేసే సూర్యుడిలా... ఈ మినీ సూర్యుడు కూడా ఇన్ఫినిటీ ఎనర్జీని సృష్టిస్తుంది. యువ భారతీయ ఇంజనీర్లు కలిసి తయారు చేస్తున్న ఈ మిలియన్ ముక్కల భారీ పజిల్ లాంటి మినీ సూర్యుడి తయారీలో సంక్లిష్టతలను భారతదేశం కంప్లీట్‌గా నేర్చుకోవాలంటే.. పూర్తి స్థాయి సిబ్బందిని పంపించడం చాలా ముఖ్యం. దీనికి సంబంధించి అన్ని విభాగాల్లో భారతీయులు ఉన్నప్పుడే.. భారతదేశం నిస్సందేహంగా ప్రాజెక్ట్‌కు సంబంధించిన డ్రాయింగ్‌లు, బ్లూప్రింట్‌లు పొందడానికి అవకాశం ఉంటుంది. కానీ, అది చేయాలంటే.. సిబ్బంది సంఖ్యను పూర్తిగా భర్తీ చేయాల్సిందే. అలా చేయకపోవడం ద్వారా.. చైనా వంటి దేశాలు అదనపు సిబ్బందిని పంపించడానికి భారతదేశమే అవకాశం కల్పించినట్లు అవుతుంది.

## పౌల్ట్రీ రైతులకు కోట్లల్లో నష్టం

బర్డ్ ఫ్లూ విజృంభిస్తున్నది. ఇప్పటికే ఏపీలో లక్షలాది కోళ్లు చనిపోయాయి. పౌల్ట్రీ రైతులకు కోట్లల్లో నష్టం వాటిల్లింది.. బర్డ్ ఫ్లూ విస్తరిస్తున్న నేపథ్యంలో చికెన్ తినొద్దని ప్రభుత్వాలు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరులో ఓ వ్యక్తిలో బర్డ్ ఫ్లూ లక్షణాలు కనిపించడంతో.. రెండు తెలుగు రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. ఆంధ్ర సరిహద్దుల్లో నుంచి కోళ్లను తెలంగాణలో కిరానివ్వకుండా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. బర్డ్ ఫ్లూ వ్యాపిస్తున్న నేపథ్యంలో చికెన్ అమ్మకాలు దారుణంగా పడిపోయాయి. మొన్నటిదాకా కిలో చికెన్ ధర 230 నుంచి 250 వరకు పలకగా.. ఇప్పుడు అది 150 కి పడిపోయింది. బర్డ్ ఫ్లూ వ్యాపిస్తున్న నేపథ్యంలో చికెన్ కు డిమాండ్ అమాంతం పడిపోయింది. అయితే బర్డ్ ఫ్లూ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు హైదరాబాదులో దాడులు చేయడం మొదలుపెట్టారు. హైదరాబాదులోని రసూల్ పుర అన్నా నగర్ ప్రాంతంలో అధికారులు తనిఖీలు నిర్వహించగా దిమ్మ తిరిగిపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఆ తనిఖీల్లో పాల్గొన్న అధికారులు ముక్కు మూసుకోవాల్సి వచ్చింది.హైదరాబాద్ నగరంలో విస్తారంగా రెస్టారెంట్లు, హోటళ్లు ఉంటాయి. వీటన్నింటికీ పాతబస్తీలోని కొన్ని ప్రాంతాల నుంచి చికెన్ సరఫరా అవుతున్నది. చికెన్ కు ప్రస్తుతం డిమాండ్ తగ్గడంతో.. దానిని క్యాష్ చేసుకోవడానికి చికెన్ సప్లయర్స్ సరికొత్త మార్గాన్ని అన్వేషించారు. తక్కువ ధరకు కోళ్లను కొని.. వాటి మాంసాన్ని నిలువ చేయడం మొదలుపెట్టారు. ఇలా నిల్వచేసిన మాంసాన్ని హైదరాబాద్ నగరంలోని వివిధ రెస్టారెంట్లకు, హోటళ్లకు సరఫరా చేస్తున్నారు.. వారు తనిఖీలు నిర్వహించగా ఐదు క్వింటాళ్ల కుళ్ళిన చికెన్ కనిపించింది. పైగా ఆ చికెన్ తీవ్రమైన దుర్వాసన వస్తున్నది. బర్డ్ ఫ్లూ నేపథ్యంలో చికెన్ తక్కువ ధరకు దొరుకుతున్న నేపథ్యంలో.. రెస్టారెంట్లకు పాత రేటుకే సప్లయర్స్ అమ్ముతున్నారు. పైగా తక్కువ ధరకు కోళ్లను ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చేసి.. వాటిని వధించి ఇలా చికెన్ నిల్వ చేస్తున్నారు. అయితే వారి దుర్మార్గం ఇప్పుడు ఇలా అధికారులతో వెలుగులోకి వచ్చింది.. ఇప్పుడు మాత్రమే కాదు.. గతంలోనూ ఈ ప్రాంతంలో ఇలానే కుళ్ళిన చికెన్ నిలువ చేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. అయినప్పటికీ సప్లయర్స్ తమ ధోరణి మార్చుకోవడం లేదు. అడ్డగోలుగా దోచుకోవడానికి ఇలా కుళ్ళిన చికెన్ అమ్ముతూ.. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు.

# మంత్రి ఉత్తమ్ కు ఉసురు తగులుతుంది

■ సూర్యాపేటలో పంటలు ఎండిపోతున్నాయి

**జయభేరి, సూర్యాపేట:**

సూర్యాపేట జిల్లా పర్యటనలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేసారు. సాగుకు నీళ్లివ్వక రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి రైతుల ఉసురు తగులుతుంది. తక్షణమే మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగంలో తేవాలి. ప్రభుత్వానికి జల విధానం లేదా ? తెలంగాణ నీళ్లు మలపాలన్న సోయి లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మేడిగడ్డను వాడుకోక తెలంగాణను ఎండబెడుతున్నారు. మరోపక్క ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 199 టీఎంసీలతో బనకచర్లలో ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. కానీ మన ముఖ్యమంత్రి మాత్రం నాగార్జున సాగర్ ను కూడా మన ఆధీనంలోకి తీసుకురాలేకపోయారు. కాళేశ్వరం ద్వారా సూర్యాపేట జిల్లాలో గోదావరి జలాలను పారించిన కేసీఆర్. కృష్ణా పరివాహక ప్రాంతంలోనూ గోదావరి నుంచి నీళ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ ది . కేసీఆర్ హయాంలో కోదాడ నియోజకవర్గానికి కాళేశ్వరం ద్వారా లక్షా 22 వేల ఎకరాలకు నీళ్లు అందించారని అన్నారు.


ఇప్పుడు నీళ్లు ఎందుకు తేవడం లేదని ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని సవాలు చేస్తున్నాను. ఇప్పుడు నీళ్లు ఎందుకు తేవడం లేదు..? మేడిగడ్డ పాడయిందా ? రాజకీయ కక్షతోనే మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగించడం లేదని ఇంజనీర్లు చెబుతున్నారు. మరో 40 రోజుల పాటు నీళ్లు ఇస్తేనే



పంటలు చేతికొచ్చే అవకాశం ఉంటుంది. పోయిన ఏడు నీళ్లు ఇవ్వక సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో 4 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయింది. ఈ మొత్తం వ్యవహారానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బాధ్యత వహించాలని అన్నారు. సూర్యాపేట జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయంటే ఆ పాపం, ఉసురు మంత్రి ఉత్తమ్ కు తగులుతుంది. జిల్లా మంత్రియే కాకుండా సాగునీటి శాఖ మంత్రిగా ఉండి ఈ ప్రాంతానికి నీళ్లు ఇవ్వని మంత్రి ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే . రోజంతా కేసీఆర్ ను తిట్టుకుంటూ తిరిగితే కాంగ్రెస్ నాయకులకు ఒరిగేదేమీ లేదు. కేసీఆర్ ప్రజల పట్ల, రాష్ట్రం పట్ల ప్రేమతో పరిపాలించారు. 14 నెలల్లో 30 సార్లు ఢిల్లీ వెళ్ళిన సీఎం రేవంత్ రెడ్డి. ఎవరు ఏమనుకున్నా ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దల కాళ్లు పట్టుకుంటా అన్నట్లుగా సీఎం వ్యవహరిస్తున్నారు. ఏ ఒక్క అంశంపై ముఖ్యమంత్రి ఆలోచన చేయకుండా పాలిస్తున్నారు. మహిళలకు ఒక్క కార్యక్రమాన్ని కూడా చేయని కాంగ్రెస్ ప్రభుత్వం. మహిళల అంశాలపై ముఖ్యమంత్రి కనీసం ఒక సమీక్ష చేయలేదు. మహిళలకు ప్రభుత్వం ఏమి చేయలేదు. చర్చలు రావాలని ప్రభుత్వ పెద్దలకు సవాలు చేస్తున్నానని అన్నారు. కేసీఆర్ హయాంలో మహిళలకు పెద్ద పీట వేశాం. మహిళా అభివృద్ధి, సంక్షేమం కోసం కేసీఆర్ ఎంతో కృషి చేశారు. కేసీఆర్ హయాంలో మహిళలపై నేరాలు చేయాలంటే వెన్నులో వణుకుపుట్టేది . కానీ ఇప్పుడు రాష్ట్రంలో మహిళలకు భద్రత లేని పరిస్థితి వుంది. మతకల్లోలం లేని ప్రాంతం లేదు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో శాంతి భద్రతల సన్నగిల్లాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఏ వర్గానికి కాంగ్రెస్ చేసిందేమీ లేదు. ఎస్సీ వర్గీకరణ కోసం కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎస్సీ, బీసీల జనాభాను తక్కువ చేసి చూపిస్తున్నది. గందరగోళం.. కాకిలెక్కలతో కాలం వెల్లదీస్తున్న సీఎం రేవంత్ రెడ్డి. బీఆర్ఎస్ పార్టీ గల్లా పట్టుకొని అడిగితే రైతు రుణమాఫీని ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఎవరికీ సంపూర్ణంగా రుణ మాఫీ కాలేదని అన్నారు. రైతుభరోసా ఒక్కో గ్రామంలో సగం మంది రైతులకు కూడా రాలేదన్నారు.

# ఉద్దెమర్రి పురాతన శ్రీ విష్ణు శివాలయ అభివృద్ధికి మోక్షం

- ఆలయ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న వజ్రేశ్ యాదవ్
- వజ్రేశ్ యాదవ్ ను గజమాలతో సన్మానించిన గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు



✍ జయభేరి, ఫిబ్రవరి 18:

ఉద్దెమర్రి లోని అతి పురాతన శ్రీవిష్ణు శివాలయ అభివృద్ధికి టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ కృషి చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారికీ ప్రత్యేక ధన్య వాదాలు తెలియచేస్తూ ఉద్దెమర్రి మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో సోమవారం బోడుప్పల్ లోని వజ్రేష్ యాదవ్ నివాసానికి గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు తరలివెళ్లారు. అనంతరం టిపిసిసి ఉపాధ్యక్షుడు వజ్రెష్ యాదవ్ ను గజమాలతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రిలో అక్కన్న మాదన్నలు నిర్మించిన అతి పురాతణమైన శ్రీవిష్ణు శివాలయాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని, ఈ విషయాన్ని వజ్రేష్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఆలయాన్ని సందర్శించిన వజ్రేష్ యాదవ్, దేవాదయ ధర్మదాయ శాఖ మంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి రూ.50 లక్షలు కేటాయించి టెండర్లు జారీ చేయించారని చెప్పారు. ఇందుకు కృతజ్ఞతగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు వజ్రేష్ యాదవ్ కు ధన్యవాదాలు తెలియచేశారు. ఆలయానికి నిధులు కేటాయించడంలో వజ్రేష్ యాదవ్ కీలక పాత్ర పోషించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ బాలనర్సింహా, సీనియర్ నాయకులు విష్ణు గౌడ్, వెంకటగిరి ప్రసాద్, నల్ల ప్రభాకర్ రెడ్డి, పెద్ది రెడ్డి వెంకట్ రెడ్డి, శ్రవణ్ కుమార్, లక్ష్మన్, గోపిరెడ్డి, నర్సింలు, భవానందం, సాయికుమార్, బ్రహ్మం, శ్రీనాథ్, ఆలయ కమిటీ సభ్యులు బూడిద రవీందర్ గౌడ్, సామల రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## సీనర్జీ క్రాఫ్ బెస్ట్ అవార్డు

- గోలి సంతోష్

✍ జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 18 :

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ అధినేత ఫర్టిలైజర్స్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ మంగళవారం హైదరాబాదులో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సీనర్జీ క్రాప్ కంపెనీ వారు నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ టెలివిజన్ యాంకర్ ఉదయ భాను చేతుల మీదుగా సీనర్జీ క్రాప్ కంపెనీ వారి బెస్ట్ అవార్డు అందుకున్నారు, ఈ సందర్భంగా గోలి సంతోష్ మాట్లాడుతూ, రైతులు బాగుంటే దేశం బాగుంటుందని, శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ షాప్ ద్వారా రైతులకు సినర్జీ కంపెనీ వారి ఉత్పత్తులు అందించడం జరుగుతుందని, లాభాపేక్ష లేకుండా రైతులకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని అందులో భాగంగా సినర్జీ కంపెనీ వారు ఉమ్మడి మెదక్ జిల్లాలో బెస్ట్ సేల్ అవార్డు అందజేయడం జరిగిందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు

## ఈత చెట్లను పరిశీలించిన గజ్వేల్ ఎక్సైజ్ ఎస్సై



✍ జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 18 :

గుర్తుతెలియని వ్యక్తులు ఈత చెట్లను కాల్చడంతో మంగళవారం అహ్మదిపుర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో వైస్ ప్రెసిడెంట్ బోర్రనా సత్యనారాయణ గౌడ్, సభ్యులు కొత్తపల్లి వెంకటేష్ గౌడ్, కొత్తపల్లి బాల్ రాజు గౌడ్, కొత్తపల్లి బాలు గౌడ్ , కొత్తపల్లి చిన్న వెంకట్ గౌడ్, గజ్వేల్ ఎక్సైజ్ సీఐ ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన గజ్వేల్ ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాస్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి ఈత చెట్లను దహనం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈత చెట్లను కాల్చిన వ్యక్తులు ఎవరైనా సరే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఎక్సైజ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, మరియు గౌడ్ సంఘం సభ్యులు కొత్తపల్లి జగన్ గౌడ్, సిల్వరి అంజా గౌడ్ గౌడ్ , చిలవరి బాలరాం గౌడ్, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గ్యార షరీఫ్ దర్గాలో ప్రత్యేక పూజలు

- పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



✍ జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 18 :


మైనంపల్లి హనుమంతరావు దంపతుల పెళ్లిరోజు సందర్భంగా గజ్వేల్ లో గల గ్యార షరీఫ్ దర్గాలో గజ్వేల్ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిట్కల్ మైపాల్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, గోపాలరావు పంతులు, గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజిరెడ్డి, కాలకల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంతోష్ పంతులు, కాలకల్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, జగదేపూర్ కాంగ్రెస్ నాయకులు బంగారు రెడ్డి, గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు నాయిని తిరుపతి, ఉప్పల ప్రవీణ్ గుప్తా, బాలయ్య గారి రాజు, మామిడి కృష్ణ, కరుణాకర్ రెడ్డి, సమీర్ ఇర్షద్, సూరజ్ ,జమీల్ మిర్షద్ ,ఖలీమ్, ఇర్షద్ బాబా, మహమ్మద్ రహీం ,ఆరిఫ్,బాబా ,నాగరాజు ,చంద్రయ్య. తదితరు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలి



✍ జయభేరి, దేవరకొండ :

భారతీయ జనతా పార్టీ ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గం TPUS బలపరిచిన ఉపాధ్యాయ అధ్యాపక సంఘాల ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని పట్టణంలో ఓటర్లను ఇంటికి వెళ్లి కలిసి ఓటు అభ్యర్థించడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వస్కుల సుధాకర్, నేతాల వెంకటేష్ యాదవ్, జల్దా భాస్కర్, గంజి హరి, సముద్రాల సహదేవుడు (దేవరకొండ వాసవి క్లబ్ అధ్యక్షులు), అవ్వారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## బాలు మృతదేహం లభ్యం

- పోస్ట్ మార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగింత

✍ జయభేరి, ఫిబ్రవరి 18:

పొన్నాల గ్రామంలోని చిత్తారమ్మ గండి చెరువులో గల్లంతయిన వారి కోసం పోలీసులు గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చేపట్టగా చివరకు సోమవారం సందీప్ సాగర్ మృతదేహన్ని వెలికి తీయగా మంగళవారం పాలసంతుల బాలు మృతదేహం లభ్యం అయింది. ఈ మేరకు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు. ఏది ఏమైనా ఈత సరదా యువకుల ప్రాణాల మీదకు వచ్చి ఆ కుటుంబ సభ్యులకు తీరనీ శోకాన్ని మిగిల్చింది.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక్కరికి మూడు రోజుల జైలు శిక్ష

- వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 21 మందికి జరిమాన
- ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష
- గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి

✍ జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 18 :

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 21, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా మంగళవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ చేసి 21 మందికి 15,వేల రూపాయల జరిమాన, ఒక వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష విధించారు జైలు శిక్ష పడిన వారి వివరాలు అమర్ జిత్ తండ్రి శిటల్, రాష్ట్రం ఉత్తరప్రదేశ్, ప్రస్తుత నివాసం గజ్వేల్ పట్టణం. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో పెద్దమొత్తంలో విదేశీ కరెన్సీ పట్టివేత

✍ జయభేరి, హైదరాబాద్ :

హైదరాబాద్ నుంచి దుబాయ్కి వెళ్తున్న ఓ ప్రయాణికుడి కదలికల పై సీఐ ఎస్ఎఫ్ అధికారులకు అనుమానం వచ్చింది. దీంతో అతడిని క్షుణ్ణంగా తనిఖీ చేయగా 22 లక్షల విలువైన విదేశీ కరెన్సీ లభించింది కరెన్సీని స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ప్రయాణికుడిని అమీర్ అహ్మద్ గా గుర్తించారు. అతడిని అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు.

# సెల్ ఫోన్ ను అపహరించిన ఇద్దరు దుండగులు

- గంట వ్యవధిలోనే నిందితులను పట్టుకున్న జీనోమ్ వ్యాలీ పోలీసులు
- సిబ్బంది పనితీరుపై హర్షం వ్యక్తం చేసిన డీసీపీ, ఏసిపి



✍ జయభేరి, ఫిబ్రవరి 18:

సెల్ ఫోన్ మాట్లాడుతూ.. వెళ్తున్న ఓ వ్యక్తి నుండి ఫోన్ లాక్కెళ్లారు ఇద్దరు దుండగులు. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా తుర్కపల్లి సమీపంలో చోటు చేసుకుంది. తుర్కపల్లి సమీపంలోనీ భారత్ బయోటెక్ పరిశ్రమలో విహారి కృష్ణ (23) విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే సోమవారం రాత్రి డ్యూటీ ముగించుకుని తుర్కపల్లి లోని తన రూమ్ కు ఫోన్ మాట్లాడుకుంటూ వస్తున్నారు.

ఈ క్రమంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు బైక్ పై వచ్చి అతని సెల్ ఫోన్ ను లాక్కెళ్లి పోయారు. ఈ మేరకు జీనోమ్ వ్యాలీ పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు తుర్కపల్లి వెళ్లే రహదారిలో సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులు గంట వ్యవధిలోనే నిందితులను పట్టుకున్నారు. వీరు తుర్కపల్లి గ్రామానికి చెందిన చీర్ల ఠాగూర్ (22) , చీర్ల శ్రీశైలం (24) లుగా పోలీసులు గుర్తించారు. వీరి వద్ద నుండి మొబైల్ ఫోన్లు, బైక్ ను స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించారు. అయితే నిందితులను కేవలం గంట వ్యవధిలోనే చాక చక్యంతో సీఐ వెంకట్ రెడ్డి నేతృత్వంలో పట్టుకున్న పోలీస్ సిబ్బంది జంగయ్య, చందు, యాదగిరి, లక్ష్మణ్ లను మేడ్చల్ జోన్ డీసీపీ, ఏసిపి లు అభినందించారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభను విజయవంతం చేయండి

- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి



✍ జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 18 :

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఈ రోజు ఉదయం 10 గంటలకు మన ప్రియతమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి గారి ఆధ్వర్యంలో పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యకర్తల మరియు పట్టభద్రుల సమావేశం కలదు అని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి తో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, కోఆర్డినేటర్ గుత్తా అమిత్ రెడ్డి ( తెలంగాణ డైరీ డెవలప్మెంట్ చైర్మన్ )వారితో పాటు మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ తో పాటు ముఖ్య నాయకులందరూ వస్తున్నారు కావున గజ్వేల్ నియోజకవర్గ కార్యకర్తలు నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పట్టభద్రులు మీడియా మిత్రులు అందరూ ఈ సమావేశానికి విచ్చేసి విజయవంతం చేయాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, సుకెందర్ రెడ్డి, నక్క రాములు, గుంటుకు శ్రీను, సమీర్, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, గడేపల్లి శ్రీను, జంగం రమేష్ గౌడ్, దప్పు గణేష్, దయాల యాదగిరి, అండిపూర్ బాలాగౌడ్, శ్రావణ్, మహేష్, కొడకాండ్ల బాలు తదితరులు పాల్గొన్నారు

# దళిత ఆత్మగౌరవ పతాక భాగ్యరెడ్డి వర్మ

- డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి
- డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు



✍ జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 18 :

మహాత్మాగాంధీ, అంబేద్కర్‌ల కంటే ముందే అస్పృశ్యత నివారణకై, అణగారిన వర్గాల హక్కులకై గళమెత్తిన గొంతుక, దళితుల ఆత్మగౌరవానికి ప్రతీక, అది హిందూ ఉద్యమ నిర్మాత, విద్యా ప్రదాత, దీనజన బాంధవుడు, సంఘసంస్కర్త, నిమ్న జాతి జీవన వికాస భాగ్యరేఖ, తెలంగాణ గడ్డపై ఉదయించిన భాగ్యోదయం మన మాదరి వేంకట భాగ్యరెడ్డి వర్మ 86 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం నాడు గజ్వేల్ అంబేడ్కర్ భవన్ లో దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు అధ్వర్యంలో అయన ప్రతిమకు పూలతో ఘనంగా నివాళ్ళులర్పించి అయన సేవలు కొనియాడారు.ఈ సందర్భంగా ఏగొండ స్వామి,వేణు మాట్లాడుతూ భాగ్యరెడ్డివర్మ 1888 మే 22న దళిత నిరుపేద కుటుంబంలో పుట్టిన భాగ్యరెడ్డి వర్మకు తల్లిదండ్రులు పెట్టిన పేరు మాదరి వేంకట భాగయ్య. అయితే దళితులు ఈ దేశ మూలవాసులని, వారే మొదటి పాలకుడు అనే అర్థాన్ని సూచించేందుకే రెడ్డి పదాన్ని వారి కులగురువైన భాగయ్యకు రెడ్డి పదాన్ని చేర్చి 'భాగ్యరెడ్డి గా మార్చారు. తదనంతర కాలంలో హిందూ సమాజానికి భాగ్యరెడ్డివర్మ చేసిన సేవకు ఆర్య సమాజం ఆయనకు వర్మ అనే బిరుదును ప్రదానం చేసింది. భాగ్యరెడ్డివర్మ ఆంధ్ర మహాసభ, ఆది హిందూ మహాసభ, అఖిల భారత 'అంటరాని' వర్గాల సభ వంటి సంస్థలు జాతీయ స్థాయిలో నిర్వహించిన అనేక సభలలో పాల్గొని తన జీవిత కాలంలో సుమారు 3,348 ఉపన్యాసాలు ఇచ్చాడు.దళిత జనోద్ధరణకై, వారి హక్కుల సాధనకై, హిందూ సమాజ పరిరక్షణకై జీవిత చరమాంకం వరకు పోరాడి ఎందరికో మార్గదర్శకుడుగా నిలిచిన మన భాగ్యనగరపు భాగ్య రత్నం భాగ్యరెడ్డివర్మ క్షయ వ్యాధితో 1939 ఫిబ్రవరి 18న మరణించాడన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ నియోజకవర్గ నాయకులు మాసన్ పల్లి మైసయ్య,శ్రావణ్, లింగం,శేఖర్,అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## పాండవ కృష్ణ ధ్యాన క్షేత్రంలో ఏడవ వార్షికోత్సవ వేడుకలు

- యోగా ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం
- ముఖ్యఅతిథిగా గజ్వేల్ ఏ సీ పి పురుషోత్తమ రెడ్డి

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 18 :**

గజ్వేల్ మండలం కోమటిబండ గ్రామంలో పాండవ కృష్ణధ్యానక్షేత్రం సప్తమ వార్షికోత్సవ వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గజ్వేల్ ఏసీ పి పురుషోత్తమ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి వారి వారి స్థాయిలో మానసిక ఒత్తిడి అనేది ఉంటుంది అది సహజం కూడా దీని అధిగమించాలంటే శారీరకమైన యోగాసనాలతో పాటు మానసికంగా ధ్యానం ఎంతో ఉపయోగపడుతుంది ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్న మహాలయ పిరమిడ్ ట్రస్టు సభ్యులను ఎసిపి అభినందించారు. అలాగే ఈ పిరమిడ్ కోసం ఎకరం స్థలాన్ని ఇచ్చిన కర్నాల కుటుంబ సభ్యులందరినీ శాలువా లువతో సత్కరించారు. యోగా ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది అన్నారు. యువత చెడు మార్గాలలో వెళ్లకుండా యోగా ధ్యానం వారికి ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. మనసు బాగుంటేనే మనం చేసే పనులు అలవాట్లు మానసిక స్థితి బాగుంటుందన్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో మానసిక సమస్యల తలెత్తినప్పుడు ప్రారంభంలోనే చికిత్సలు తీసుకుంటారన్నారు. మన ప్రాంతంలో అలాంటి మానసిక సమస్యలను తలెత్తినప్పుడు చికిత్స తీసుకోవడానికి సంకోచిస్తారన్నారు ఇలాంటి వ్యతిరేక ధోరణి మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట సిఐ లతీఫ్, నర్సింలు, బాల్ రెడ్డి, రాజిరెడ్డి, స్థల దాతలు కర్నాల కుటుంబ సభ్యులు, దాదాపు 200 మంది ధ్యానులు పాల్గొన్నారు. వారికి నిర్వాహకులు అమృత ఆహారాన్ని ఏర్పాటు చేశారు.

## 3 కాకపోతే 30 కేసులు పెట్టుకోండి



**జయభేరి, విజయవాడ, ఫిబ్రవరి 18:**

ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని, అందులో భాగంగా తమ పార్టీ నేతలను అరెస్ట్ చేస్తున్నారని వైసీపీ నేతలు ఆరోపిస్తుంటారు. అయితే విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ చెప్పే రెడ్ బుక్ గురించి మాజీ మంత్రి కొడాలి నాని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను రెడ్ బుక్ చూడలేదు అని, అందులో తన పేరు ఉందో లేదో తెలియదంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారుమాజీ సీఎం జగన్ గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీతో ములాఖత్ అయ్యేందుకు వచ్చిన సమయంలో కొడాలి నాని సైతం జైలు వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. గతంలో తమ ప్రభుత్వం కాబట్టి యాక్టివ్ గా మాట్లాడాం, ఇప్పుడు మా ఉద్యోగాలు పోయాయి (ఎమ్మెల్యేలుగా ఓడిపోయాం) ఇంకేం మాట్లాడతాం?. ఈ అరెస్టులు ఇవన్నీ చాలా చిన్న విషయాలన్న కొడాలి నాని, తమ మీద 3 కాకపోతే 30 కేసులు పెట్టుకోండి అంటూ కూటమి ప్రభుత్వానికి సవాల్ విసిరారువిజయవాడ జిల్లా సబ్ జైల్ లోపలికి మాజీ మంత్రులు, వైసీపీ కీలక నేతలు కొడాలి నాని, పేర్ని నానికి జైలు అధికారులు అనుమతి నిరాకరించారు. నేటి ములాఖత్ లో వల్లభనేని వంశీని జైలులోకి వెళ్లి పరామర్శించేందుకు అనుమతి నిరాకరించారు. మాజీ సీఎం జగన్ తో కలిసి జైల్లోకి వెళ్లేందుకు సింహాద్రి రమేష్ ను అనుమతించారు. అయితే ములాఖత్ లో వంశీని కలిసేందుకు జగన్ తో పాటు పేర్ని నాని, కొడాలి నాని పేర్లు ఇచ్చినట్లు సమాచారం. కానీ సెక్యూరిటీ కారణాలతో కొడాలి నాని, పేర్ని నానికి జైలు అధికారులు అనుమతి ఇవ్వలేదని సమాచారం.వైసీపీ ఐదేళ్ల పాలలో తప్పు చేసిన వారి పేర్లను తన రెడ్ బుక్ లో నోట్ చేసుకుంటున్నానని గతంలో నారా లోకేష్ పలుమార్లు అన్నారు. అయితే అప్పుడు అధికారంలో ఉన్న వైసీపీ నేతలు లోకేష్ మాటల్ని అంతగా పట్టించుకోలేదు. కానీ ఏపీలో వైసీపీ ఘోర పరాజయం, అద్భుత విజయంతో కూటమి అధికారంలోకి వచ్చాక పరిస్థితులు మారిపోయాయి. వైసీపీ హయాంలో జరిగిన దారుణాలు, అక్రమ కేసులపై ఫోకస్ చేస్తున్నాం.. వారి అవినీతిని బయటకు తీస్తామని నారా లోకేష్ సహా టీడీపీ అన్నారు. ఈ క్రమంలో ఇటీవల గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టయ్యారు. నెక్స్ట్ అరెస్ట్ అయ్యేది కొడాలి నానినే అని, రెడ్ బుక్ లో ఆయన పేరు ఉందని టీడీపీ నేతలు వైరల్ చేశారు. త్వరలోనే నారా లోకేష్ రెడ్ బుక్ లో కొడాలి నాని పేరు తీస్తారని, మాజీ మంత్రి అరెస్ట్ తప్పదని కూటమి నేతలు చేసిన కామెంట్లపై తాజాగా ఆయన స్పందించారు. తనకు ఏ రెడ్ బుక్ గురించి తెలియదని, తన పేరు ఉందో లేదోనన్నారు.

## తెలంగాణ హైకోర్టులో విషాదం..

- వాదనలు వినిపిస్తూ గుండెపోటుతో లాయర్ కన్నుమూత



**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 18:**

ఇటీవల పెళ్లిళ్లలో డ్యాన్స్ చేస్తూ, ఊరేగింపులో వరుడు ఊరేగుతూ, ఇలా వేర్వేరు ఘటనల్లో పలువురు కుప్పకూలి మృతి చెందిన ఘటనలు వరుసగా జరిగాయి. సేమ్ టు సేమ్ అలాంటి ఘటన తెలంగాణలో మంగళవారం జరిగింది. తెలంగాణ హైకోర్టులో ఓ లాయర్.. సీరియస్ గా వాదనలు వినిపిస్తూ, తుదిశ్వాస విడిచారు. ఏకంగా న్యాయస్థానంలోనే ఆయన కుప్పకూలి మృతి చెందడంతో అక్కడ విషాదఛాయలు అలుముకున్నాయి.

న్యాయవాది పసునూరి వేణుగోపాల్.. మంగళవారం రోజు వారీ మాదిరిగానే హైకోర్టుకు వచ్చారు. తన క్లయింట్ తరపున సీరియస్ గా వాదనలు వినిపిస్తున్నారు. అప్పుడే అకస్మాత్తుగా గుండెపోటుకు గురై కుప్పకూలి తుది శ్వాస విడిచినట్లు సమాచారం. వాదనలు వినిపిస్తూ న్యాయవాది వేణుగోపాల్ కన్నుమూయగా, తోటి న్యాయవాదులు దిగ్భ్రాంతికి గురయ్యారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# భాగ్యరెడ్డి వర్మ.. ఈనాటి యువతరానికి ఆదర్శం...

- ఆయన దారిలో యువతరం ముందుకు సాగాలి...
- తెలంగాణ దిశ మహిళా సేవ సమితి అధ్యక్షురాలు కె ఇందిరా కృపాకర్ పిలుపు...

**జయభేరి, హైదరాబాద్ :**



భాగ్యరెడ్డివర్మ.. ఈనాటి యువతీ యువకులకు మార్గదర్శకులుగా నిలుస్తున్నారు.. బాల్య వివాహాలను నిర్మూలించడం, దేవదాసి, జోగిని వంటి దురాచారాలు నిర్మూలించడం. నిజాం దేవదాసి వ్యవస్థను నిర్మూలించిన సంఘసంస్కర్త..అహింసా సమాజంలను స్థాపించి హైదరాబాదు ప్రాంతంలో సంఘసంస్కరణలకై కృషిచేశాడు. దేవదాసి వ్యవస్థను నిర్మూలించాడు.భాగ్యరెడ్డి వర్మ, ఏ హిందూ పురాణేతిహాసాల్లోనూ పంచములనే పదం లేదని, ఈ ప్రాంతానికి మొట్టమొదటి నుండి స్థానికులైన ప్రజలు పంచములే కాబట్టి, ఇప్పటి నుండి ఆది ఆంధ్రులనే వ్యవహారం సరైనదని తీర్మానించాడు. 1917 నుండి 1938 వరకు ఆది ఆంధ్రమహాసభలు దాదాపు ప్రతిసంవత్సరం జరిగాయి. అంటరానివారిని ఆది హిందువులుగా పిలవాలని డిమాండు చేశారు.

ఈ సందర్భంగా.. తెలంగాణ దిశా మహిళా సేవ సమితి అధ్యక్షురాలుగా ఆమె మాట్లాడుతూ..భాగ్యరెడ్డి వర్మ గుణగణాలను ఈనాటి యువతరం కచ్చితంగా అలవర్చుకుంటే సమాజం బాగుపడుతుందని కమ్యూనిస్టు నేతగా జీవితమే తన పోరాటమని, భాగ్యరెడ్డి వర్మ ఈ సమాజానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని కొనియాడారు.. ఈ సందర్భంగా చిన్నారులతో తమ సంతోషాన్ని పంచుకొని స్వీట్లు అందించారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ దిశ మహిళ సేవా సమితి.. అధ్యక్షురాలు కే ఇందిరా కృపాకర్, కదారి నిర్మల, రత్నకుమారి, సంధ్య, లావణ్య, వసుందర, నామిక తదితర మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నాచారంలో హెల్త్ క్యాంపు నిర్వహణ


**జయభేరి, కొండపాక, ఫిబ్రవరి 18 :**



కొండపాక మండలం లోని జప్తి నాచారం గ్రామంలో ఐఎన్టియుసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదితి హాస్పిటల్ వారి సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. మాజీ మంత్రి వర్యులు ప్రస్తుత CWC మెంబర్ మరియు ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డా . సంజీవరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ఏస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయకుమార్, ములుగు మండల అధ్యక్షులు శ్రీనివాస్ గుప్త, తీగుల్ సర్పంచ్ భాను ప్రకాష్ గారు ఎన్ఎస్యుఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ రాచకొండ తో జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంజీవరెడ్డి కార్మికులకు చేసిన సేవలు మరువలేనివని దేశవ్యాప్తంగా ఉన్న కార్మికుల ప్రేమానురాగాలతో సంజీవరెడ్డి నిండు నూరేళ్లు జీవించాలని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం, అంకిరెడ్డి పల్లి ఉపసర్పంచ్ నర్సింగరావు,నాగరాజు, బ్రహ్మం, శ్రీనివాస్, నర్సిములు,వీరబ్రహ్మం, కిషన్,సంజీవ్, కర్ణాకర్,కొమురయ్య, రమేష్, రాజయ్య, మల్లయ్య ,భాను చందు, కుంచం రవి, మల్లికార్జున్, సుభాష్,ఐఎన్టియుసి నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హైడ్రా స్మూత్ వార్నింగ్

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 18:**



మోసగాళ్లు టెక్నాలజీని బాగా వినియోగించుకుంటున్నారు. ప్రజల ఆశలను సొమ్ము చేసుకుంటున్నారు. వీటి బారినపడిన వాళ్లు చాలామంది కష్టాలు తెచ్చుకుంటున్నారు. లెటెస్ట్ గా హైడ్రా చీఫ్ ఏవీ రంగనాథ్ ప్రజలను సున్నితంగా వార్నింగ్ ఇచ్చారు. అనధికారిక లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసి ఇబ్బందులకు గురి కావొద్దన్నది అందులోని కీలకమైన పాయింట్. ఇంతకీ అసలేం జరిగింది?ఈ మధ్యకాలం న్యూస్ పేపర్లు, టీవీలు, ఎఫ్ఎం రేడియోల్లో ఓ తరహా వార్తలు హంగామా చేస్తున్నాయి. పెట్టుబడి పెట్టడానికి ఇదే సరైన మార్గం. ఫలానా ఏరియాలో ఫామ్ ల్యాండ్ కావాలా? తక్కువ ధరకే విక్రయం చేస్తున్నాం. పెట్టుబడికి మీకు ఇదే సరైన సమయం, ఏమాత్రం ఆలస్య చేయవచ్చు.దాని మీద వచ్చే ఆదాయం మీకేనంటూ ఒకటే ప్రకటనలు. ప్రజల వీక్ నెస్ని కొందరు తమకు అనుకూలంగా మలచుకుంటున్నారు. ఖాళీ ల్యాండ్ కొంటే ఏమొస్తుందని భావించిన కొందరు సామాన్యులు.. ఫామ్ ల్యాండ్ కొనుగోలు చేస్తే, దాని మీద ఆదాయం వస్తుందని ఆశ పడుతున్నారు.. బుట్టలో పడుతున్నారు. ఇవన్నీ గమనించిన హైడ్రా చీఫ్ అనధికార భూములు, ప్లాట్లు కొనుగోలు చేసేవారికి చిన్నపాటి హెచ్చరిక చేశారు.అనధికారిక లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసి ఇబ్బందులకు గురికావొద్దని హైడ్రా కమిషన్ ఏవీ రంగనాథ్ ప్రజలకు సూచన చేశారు. ఫార్మ్ ల్యాండ్ పేరుతో జరుగుతున్న క్రయ విక్రయాల ప్లాట్లకు అధికారిక అనుమతులుండవన్నారు. వాటిలో నిర్మాణాలను చేపట్టడానికి అనుమతులు ఇవ్వరని తేల్చేశారు.ప్లాట్లు కొనుగోలు చేస్తే తర్వాత ఇబ్బందులు తప్పవనే విషయాన్ని గుర్తు చేశారాయన. తెలంగాణ మున్సిపల్ యాక్ట్2019, పంచాయతీరాజ్ చట్టం2018 ప్రకారం వ్యవసాయ భూముల్లో ప్లాట్లు అమ్మవద్దని స్పష్టమైన నిబంధనలున్నాయని తెలిపారుప్రభుత్వానికి ఫీజులు ఎగవేయడానికి, ప్రజలను మోసం చేసేందుకు కొందరు వ్యక్తులు చేస్తున్న మోసాలను బయటపెట్టారు. ఫామ్ ల్యాండ్ కొనుగోలుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సోమవారం హైదరాబాద్ హైడ్రా ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. అందులో ఫార్మ్ ల్యాండ్స్ సంబంధించిన విక్రయాలపై ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. ఈ క్రమంలో ప్రజల్ని హెచ్చరించారు కమిషనర్.రాజేంద్రనగర్ మండలం లక్ష్మిగూడలోని 50వ సర్వే నెంబరులో ఎకరం రెండు గుంటల భూమిని ఫామ్ల్యాండ్ పేరుతో ప్లాట్లుగా అమ్ముతున్నట్లు హైడ్రాను ఆశ్రయించారు స్థానికులు. వీటి గురించి కమిషనర్ రంగనాథ్ ఆరా తీశారు. అనుమతి తీసుకుని లేఅవుట్ను అభివృద్ధి చేస్తే సర్కారుకు ఫీజు కట్టాలని, దాని నుంచి తప్పించుకునేందుకు కొందరు వ్యాపారులు వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చి అమ్ముతున్నారని వివరించారు.అలా అమ్మాలంటే కనీసం అర ఎకరా భూమిని విక్రయించాలన్నారు. అప్పుడే రిజిస్ట్రేషన్ కు ఆ భూములు పని కొస్తాయని, దీనిపై 2018లో ప్రభుత్వం ఆదేశాలిచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అయినా కొందరు అధికారులు అవేమీ పట్టించుకోవట్లేదన్నారు. అలాంటి వ్యక్తులు, సంస్థలపై చర్యలు తప్పవన్నారు. జీవో నంబరు 131 ప్రకారం 31.8.2020 తర్వాత అనధికారిక లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయడం లేదన్నారు. అనుమతి లేకుండా కడితే కూల్చేస్తామని చెప్పకనే చెప్పేశారు కమిషనర్.

## చేతులు ఎత్తిసిన చిట్టిల వ్యాపారి..?

- లబోదిబో అంటున్న బాధితులు
- పోలీస్ స్టేషన్ కు క్యూ కట్టిన చిట్టిదారులు
- చిట్టిల విలువ దాదాపు కొటి రూపాయలు పైనే

**జయభేరి, ఒంగోలు:**




ప్రకాశం జిల్లా పొదిలిలో చిట్టిల వ్యాపారి చేతులు ఎత్తేసి సంఘటన జరిగింది. నిర్వహకురాలు ప్రభుత్వ ఉద్యోగి భార్య కావడం విశేషం. మధ్యతరగతి కుటుంబికులు వారి వారి అవసరాల కొసం చిట్టిలు వేసి సమయం ముగిసిన నగదు తిరిగి ఇవ్వక పొవడంతో నిర్వహకురాలి పై పొలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చారు. గత కొన్ని నెలలుగా ప్రతీ రొజు ఇవాళ ఇస్తాను రేపు ఇస్తాను అని మాయ మాటలు చెప్పి తిరా ఉడాయించడానికి సిద్ధమైందని అనుమానం రావడంతో ఒక్క సారిగా అందరు నిలదీయడంతో నిర్వహకురాలు చేతిలెత్తేసింది, దింతో పలువురు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నిర్వహకురాలు భర్త ప్రభుత్వ ఉద్యోగి కావడంతో ఆ మహిళను నమ్మి చిట్టిలు వేశామని బాదితులు ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయలు చిట్టిలు వేశి ఒక్కసారిగా నిర్వహకురాలు చేతులు ఏత్తేయడంతో బాధితులు దిక్కొతొచని పరిస్థితిలో ఉన్నారు. బాదితులు కొద్దిమంది మాత్రమే పోలీసులను సప్రదించగా ఇంకా కొంతమంది ఫిర్యాదు చేయవలసి ఉందని వారు తెలిపారు. చిట్టిల పేరుతో లక్షల రూపాయలు వసూలు చేశి చేతులు దులుపుకున్న మహిళపై కఠిన చర్యలు తీసుకొవాలని బాధితులు కొరుతున్నారు



## నేనొక శారీ లవర్ని

- ప్రియాంక అరుల్ మోహన్

నాకు చీరలంటే ఎంతో ఇష్టమని.. ఒక్క మాటలో చెప్పాలంటే నేనో శారీ లవర్నని చెప్పారు హీరోయిన్ ప్రియాంక అరుల్ మోహన్. జూబ్లీహిల్స్ లో గ్జితి వీవ్స్లో నూతన కలెక్షన్లను ఆమె ఆవిష్కరించారు. అనంతరం ప్రియాంక మాట్లాడుతూ చీర మహిళలకు అందాన్ని ఇవ్వడమే కాకుండా మరింత గౌరవాన్ని సైతం ఇస్తుందని అన్నారు. తాను నిత్యం రకరకాల కలెక్షన్లు అన్వేషిస్తూ ఉంటానని నచ్చిన చీరను తెప్పించుకోవడం కట్టుకొని ముచ్చట తీర్చుకోవడం జరుగుతుందని అన్నారు. మార్కెట్లోకి ట్రెండీ డ్రెస్లకు ధీటుగా శారీలు కూడా వస్తుండటం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా గ్జితి వీవ్స్ ప్రతినిధులు సౌజన్య, బాబీ మాట్లాడుతూ ప్రతి కారణానికి ఓ చీర, ప్రతి సీజన్కు ఓ చీర అనే కాన్సెప్ట్ తో దేశంలోని భిన్న రకాల చేతి వృత్తుల చీరలతో పాటు డిజైనరీ చీరలు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు.

## వైద్య, ఆరోగ్య శాఖకు అత్యంత ప్రాధాన్యత

- రాజీవ్ ఆరోగ్యశ్రీకి సమృద్ధిగా నిధులు కేటాయిస్తాం
- వైద్య , ఆరోగ్య శాఖ ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి దామోదర రాజనర్సింహ

**జయభేరి, హైదరాబాద్:**

పేద, మధ్యతరగతి వర్గాలు అత్యధికంగా ఆధారపడే వైద్య, ఆరోగ్య శాఖకు నిధుల కేటాయింపులో అత్యంత ప్రాధాన్యత ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన వైద్య, ఆరోగ్యశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రీ బడ్జెట్ సమావేశంలో సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులకు పలు సూచనలు చేశారు. గత దశాబ్ద కాలంగా డ్రగ్స్, ఫుడ్ సేఫ్టీ, మెడికల్ ఎడ్యుకేషన్ విభాగాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని మంత్రులు అభిప్రాయపడ్డారు. ప్రజా ప్రభుత్వం లో ఈ మూడు విభాగాలకు ప్రాధాన్యత ఇచ్చి రాబోయే రోజుల్లో బలోపేతం చేస్తామని తెలిపారు. డ్రగ్స్, ఫుడ్ సేఫ్టీ విభాగాలను ఆధునికీకరణ చేస్తాం అన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ కి రానున్న బడ్జెట్లో సమృద్ధిగా నిధులు కేటాయించి, పేద, మధ్యతరగతి వర్గాలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తాం అన్నారు. రానున్న ఏడాది కాలంలో రాష్ట్రంలో వైద్య కళాశాల భవనాలు, ఆసుపత్రుల నిర్మాణం పనులు పూర్తవుతాయని మంత్రులు తెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకాలను పెద్ద సంఖ్యలో వినియోగించుకునేందుకు అధికారులు కృషి చేయాలని మంత్రులు ఆదేశించారు. జిల్లా కేంద్రాల్లో సైన్స్ అండ్ టెక్నాలజీ ప్లానిటోరియంలు నిర్మించే ఆలోచనలో ఉన్నట్టు మంత్రులు తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టియాన చొంగతా, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీమ్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్థిక శాఖ జాయింట్ సెక్రెటరీ హరిత తదితరులు పాల్గొన్నారు.



## ఆకట్టుకుంటున్న కిరణ్ అబ్బవరం దిల్ రూబా లేటెస్ట్ సాంగ్..

"దిల్ రూబా" సినిమా మార్చి 14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో జరిగిన ఈవెంట్ లో "దిల్ రూబా" సెకండ్ సింగిల్ 'హే జింగిలి..' రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా.. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ - "దిల్ రూబా" మూవీ చేసినందుకు చాలా గర్వంగా హ్యాపీగా ఫీలవుతున్నాను. ఇంటెన్స్ మ్యూజికల్ లవ్ స్టోరీగా "దిల్ రూబా" మీ అందరినీ ఆకట్టుకుంటుంది. సారెగమా వాళ్లు ఫస్ట్ టైమ్ ఈ మూవీతో టాలీవుడ్ లోకి వస్తున్నారు. ప్రొడ్యూసర్ రవి గారు, డైరెక్టర్ విశ్వకరుణ్ మూడేళ్లుగా ఈ ప్రాజెక్ట్ కోసం కష్టపడ్డారు. వాళ్ల కోసమైనా ఈ మూవీ తప్పకుండా సక్సెస్ కావాలి. వాలెంటైన్స్ డే సందర్భంగా "దిల్ రూబా" రిలీజ్ చేయాలని అనుకున్నాం. అయితే కంగారుగా మూవీని రిలీజ్ చేయడం ఎందుకని ఆగాం. సంక్రాంతి సినిమాలు కంప్లీట్ అయ్యాక, కంటెంట్ ను ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకుని, ప్రమోషన్ ప్లాన్ చేసుకుని మార్చి 14న హోలీ పండుగ రోజు రిలీజ్ చేయాలని ఫిక్స్ అయ్యాం. హోలీ మంచి డేట్. ప్రొడ్యూసర్స్ సపోర్ట్ వల్ల ఎలాంటి తొందరపాటు లేకుండా మూవీని రిలీజ్ చేయగలుగుతున్నాం. రుక్సర్ ఈ రోజు ఈవెంట్ కు వచ్చింది. తనతో వర్క్ చేయడం హ్యాపీగా ఉంది అన్నారు. సామ్ సీఎస్ గారి బీజీఎం చూశాక ఈ సినిమాను మీరు థియేటర్స్ లో మరింతగా ఎంజాయ్ చేస్తారనే నమ్మకం కుదిరింది.

## రాజమౌళితో స్టార్ యాంకర్ రొమాంటిక్ వీడియో..



దర్శకధీరుడు రాజమౌళి సినిమా ఇండస్ట్రీలో అపజయం అన్నది లేకుండా వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. ఇప్పుడు పాన్ ఇండియా డైరెక్టర్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. బాహుబలి లాంటి సినిమాతో ఇండియా మొత్తం తెలుగు సినిమా గురించి మాట్లాడుకునేలా చేశాడు రాజమౌళి. ప్రభాస్ హీరోగా నటించిన బాహుబలి సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా ఏకంగా 18వందల కోట్లకు పైగా వసూల్ చేసింది. అలాగే చివరిగా ఆర్ఆర్ఆర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు జక్కన్న. ఈ సినిమాతో ఏకంగా ప్రపంచం మొత్తం తెలుగు సినిమా వైపు చూసేలా చేశాడు. అంతే కాదు హాలీవుడ్ దిగ్గజ దర్శకులు కూడా రాజమౌళిని మెచ్చుకున్నారు. అంతే కాదు తెలుగు సినిమాను ఆస్కార్ వేదిక పై నిలబెట్టాడు. ప్రస్తుతం రాజమౌళి సూపర్ స్టార్ మహేష్ బాబుతో సినిమా చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ సైలెంట్ గా జరుగుతుంది. ఇదిలా ఉంటే రాజమౌళికి సంబంధించిన ఓ పాత వీడియో ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ వీడియో చూసి నెటిజన్స్ షాక్ అవుతున్నారు. ఇదెప్పుడు జరిగింది అంటూ ఆశ్చర్యపోతున్నారు. ఇంతకూ ఆ వీడియోలో ఏముందంటే.. రాజమౌళి యాంకర్ రష్మీతో కలిసి కనిపించారు. ఈ ఫన్నీ వీడియోలో రాజమౌళి రష్మీకి సైట్ వేయడం.. ఆమె రాజమౌళికి పడిపోవడం మనం చూడొచ్చు.

ఈ ఫన్నీ వీడియో పై నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఈ వీడియో విక్రమార్కుడు సినిమా సమయంలోది అని తెలుస్తుంది. అప్పట్లో యువ అనే సీరియల్ వచ్చేది అందులో రష్మీ ప్రధాన పాత్రలో నటించింది. ఆ సీరియల్లో ఓ సన్నివేశంలో ఇలా రాజమౌళి గెస్ట్ లా కనిపించారు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతుంది. ఇక రాజమౌళి సినిమాల విషయానికొస్తే మహేష్ బాబుతో జక్కన్న చేయబోతున్న సినిమా ఆఫ్రికన్ అడవుల నేపథ్యంలో ఉంటుందని తెలుస్తుంది. ఈ సినిమాలో మహేష్ బాబు డిఫరెంట్ లుక్ లో కనిపించనున్నారు. గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా ఈ సినిమాలో హీరోయిన్ గా నటిస్తుంది. త్వరలోనే ఈ సినిమా నుంచి అప్డేట్స్ అందించనున్నారు.



## ఏం అందంరా బాబు.. కుర్రాళ్లను కవ్విస్తున్న ఈమె..?

సోషల్ మీడియాలో హీరోయిన్స్ ఫోటోలకు కొదవే ఉండదు. నిత్యం నెట్టింట పదుల సంఖ్యలో హీరోయిన్స్ చిన్ననాటి ఫోటోలు కూడా వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా ఓ చిన్నారి ఫోటో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఆమె చేసిన సినిమాలు తక్కువే కానీ ఫ్యాన్ ఫాలోయింగ్ మాత్రం మాములుగా లేదు. తెలుగులో రెండే రెండు సినిమాలు చేసింది. ఆ రెండు సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి. కానీ ఆతర్వాత ఈ చిన్నది ఎక్కడా కనిపించలేదు. కానీ సోషల్ మీడియాలో ఈ బ్యూటీ చాలా యాక్టివ్ గా ఉంటుంది. అంతే కాదు తన అందాలతో కుర్రకారుకు మెంటలెక్కిస్తుంది. ఇంతకూ ఆమె ఎవరో గుర్తుపట్టారా.? ఆమె అందాలకు ఫిదా అవ్వని కుర్రాడు ఉండదు. ఇంతకూ ఆమె ఎవరు అంటే.. విక్టరీ వెంకటేశ్ హీరోగా నటించిన దృశ్యం సినిమా ఏ రేంజ్ హిట్ అయ్యిందో చెప్పక్కర్లేదు. మలయాళంలో మోహన్ లాల్ నటించిన ఈ సూపర్ హిట్ మూవీని తెలుగులో రీమేక్ చేశారు. దృశ్యం సినిమా రెండు పార్ట్ లుగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇందులో వెంకటేశ్, మీనా జంటగా నటించారు. చాలా కాలం తర్వాత వీరిద్దరి జోడి ప్రేక్షకులను అలరించింది. ఈ సినిమాలో వెంకటేష్ చిన్న కూతురుగా నటించింది అందాల భామ ఎస్తర్ అనిల్. పై ఫొటోలో ఉన్నది ఆ అమ్మడే.. ప్రస్తుతం మలయాళంలో హీరోయిన్ గా నటిస్తుంది. అప్పుడు చైల్డ్ ఆర్టిస్టుగా అలరించిన ఈ అమ్మడు.. ఇప్పుడు హీరోయిన్ గా మారిపోయింది. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. అంతేకాదు నిత్యం లేటేస్ట్ క్రేజీ ఫోటోషూట్స్ షేర్ చేస్తూ అందాలతో కుర్రకారును కట్టిపడేస్తుంది ఎస్తర్. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ వావ్ అనిపిస్తుంది ఈ ముద్దుగుమ్మ. ఈ బ్యూటీ లేటెస్ట్ ఫోటోలు కుర్రకారును కవ్విస్తున్నాయి. ఈ ఫోటోల పై మీరూ ఓ లుక్కేయండి.

## ఆ పనిని తెగ ఎంజాయ్..

హీరోయిన్ గా బిజీ అవ్వడానికి గట్టిగా ప్రయత్నిస్తుంది ఆ అందాల భామ నభా నటేష్.. నన్నుదోచుకుందువటే సినిమాతో హీరోయిన్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది ఈ ముద్దుగుమ్మ. సుధీర్ బాబు హీరోగా నటించిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. 2018లో వచ్చిన నన్నుదోచుకుందువటే సినిమా కంటే ముందు కొన్ని కన్నడ సినిమాల్లో మెరిసిందీ అందాల తార. ఇక పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైందీ ముద్దుగుమ్మ. ఇస్మార్ట్ శంకర్ తన అందం నటనతో ఆకట్టుకుంది. కానీ నభా నటించిన సినిమాలు బాక్సాఫీస్ దగ్గర అంతగా ఆకట్టుకోలేకపోయాయి. అదే సమయంలో ప్రమాదానికి గురవ్వడంతో సినిమాలకు బ్రేక్ ఇచ్చింది. ఇప్పుడు తిరిగి కోలుకొని సినిమాలు చేయాలని చూస్తుంది. మొన్నామధ్య చేసిన డార్లింగ్ సినిమా నిరాశపరిచింది. ప్రస్తుతం నిఖిల్ తో ఓ సినిమా చేస్తుంది. ఆ సినిమా తప్పాన నభా చేతిలో కొత్త సినిమా లేదు. కానీ సోషల్ మీడియాలో తన వయ్యారాలతో దర్శకనిర్మాతలకు గాలులు వేస్తుంది ఈ చిన్నది. తాజాగా నభా తన యాక్సిడెంట్ గురించి తన ఫిట్ నెస్ గురించి మాట్లాడింది. యాక్సిడెంట్ తర్వాత వర్కవుట్స్ చేయడాన్ని ఎంతో ఎంజాయ్ చేస్తున్నానని తెలిపింది ఈ బ్యూటీ. శరీరంపై మరింత అవగాహన పెరిగింది. మొబిలిటీ ఎక్సర్సైజ్‌లు, స్విమ్మింగ్, డ్యాన్సింగ్ ఎక్కువగా చేస్తున్నా.. యాక్సిడెంట్ కు ముందు హీరోయిన్నీ కాబట్టి ఏదో చేస్తున్నా అంటే చేస్తున్నా అన్నట్టు వర్కవుట్స్ చేసేదాన్ని.. కానీ ఇప్పుడు నా ఆలోచన మొత్తం మారిపోయింది అని చెప్పుకొచ్చింది నభా నటేష్.






## సతీమణి అన్నా లెజినోవా, కుమారుడు అకీరాతో మహా కుంభమేళాలో పవన్ కళ్యాణ్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఉత్తర్ ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు హాజరయ్యారు. ఇవాళ మధ్యాహ్నం ప్రయాగ్ రాజ్ చేరుకున్న పవన్.. సతీమణి అన్నా లెజినోవా, కుమారుడు అకీరా నందన్‌తో కలిసి పుణ్యస్నానం ఆచరించారు. వీరితో పాటు టాలీవుడ్ దర్శకుడు పవన్ సన్నిహితుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కూడా ఉన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఉత్తర్ ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు హాజరయ్యారు. ఇవాళ మధ్యాహ్నం ప్రయాగ్ రాజ్ చేరుకున్న పవన్.. సతీమణి అన్నా లెజినోవా, కుమారుడు అకీరా నందన్‌తో కలిసి పుణ్యస్నానం ఆచరించారు. వీరితో పాటు టాలీవుడ్ దర్శకుడు పవన్ సన్నిహితుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కూడా అక్కడే ఉన్నారు. ఈ సందర్భంగా పవన్‌తో పాటు కుటుంబ సభ్యులకు స్థానిక పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. కుంభమేళాలో తొక్కిసలాటలు, అవాంఛనీయ ఘటనలు జరుగుతున్న నేపథ్యంలో పవన్ కు పుణ్యస్నానం పూర్తయ్యే వరకూ రక్షణగా నిలిచారు. తాజాగా ఆధ్యాత్మిక పర్యటనలు చేస్తున్న పవన్ కళ్యాణ్ కుంభమేళాకు వెళ్లి పుణ్యస్నానాలు ఆచరించడం ప్రాధాన్యం సంతరించుకుంది. యూపీలోని యోగీ ప్రభుత్వం కుంభమేళాకు ఏర్పాట్లు బాగా చేసిందని పవన్ అభినందించారు. సంస్కృతి, భాషాపరంగా భారతీయులు వేర్వేరు అయినప్పటికీ ధర్మంపరంగా అంతా ఒక్కటేనని పవన్ అన్నారు. దానికి ప్రతిబింబం కుంభమేళా అని తెలిపారు. కుంభమేళాలో పాల్గొనడం తన అదృష్టమని పవన్ కళ్యాణ్ అన్నారు.

ఈ నెల 26తో కుంభమేళా ముగియనున్న నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా ప్రయాగ్ రాజ్‌కు వెళ్లి పుణ్యస్నానాలు చేసేందుకు బయలుదేరి వెళ్తున్నారు. ఇదే క్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కుటుంబ సభ్యులు కూడా కుంభమేళాలో పుణ్యస్నానాలు చేశారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com